

శోభకృత్ నామ సంవత్సర
ఉగాది
మరియు
శ్రీరామ నవమి
శుభాకాంక్షలు
jitta.bk.reddy
balakrishnareddyjitta
@jitta4BJP
జిట్టా బాలక్రిష్ణా రెడ్డి
బిజెపి నాయకులు





# భువనగిరి నియోజవర్గ ప్రజలకు ఉగాది, శ్రీరామ నవమి శుభాకాంక్షలతో...

మా మిత్రుడు తెలంగాణ స్వరాష్ట్ర సాధనే ధ్యేయంగా పోరాడిన నేత **జిట్టా బాలక్రిష్ణా రెడ్డి.**
ఆ కల నెరవేరేందుకు అనేక పోరాటాలు, ఉద్యమాలు చేశారు.. ఉద్యమం కోసం, ఎన్ని
ఒడిదుడుకులు ఎదురైనా ఆస్తులు తెగనమ్మి మరీ, తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల సాధన,
భువనగిరి నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయంగా అలుపెరగని సైనికునిలా పోరాడుతూనే ఉన్నారు.

జిట్టా చేయని పోరాటం, ఉద్యమం.. గళమెత్తని సమస్య అంటూ లేదంటే అతిశయోక్తి ఏమీ కాదు.
ఆర్థిక ఇబ్బందులు చుట్టు ముట్టినా.. జనం కోసమే బతికారు.. సమస్యల పరిష్కారం కోసమే
పరితపించారు. **తెలంగాణ ప్రజలకు పరిచయం అక్కరలేని పేరు జిట్టా బాలక్రిష్ణా రెడ్డి.**
మూడు దశాబ్ధాలకు పైగా వారు సాగించిన సామాజిక, రాజకీయ ప్రస్థానం గురించి
భువనగిరి నియోజకవర్గ ప్రజలకు ఆయన చేసిన సేవలను గుర్తుచేయాలని భావిస్తున్నాం.
ఏ పదవులు చేతిలో లేకుండానే మీకు ఇంత చేయగలిగిన జిట్టా...
అధికార పదవుల్లో ఉంటే ఇంకెంత చేయగలరో ఆలోచించండి.

మీ వాడిగా... అన్ని తెలిసిన **జిట్టా బాలక్రిష్ణా రెడ్డికి** భవిష్యత్తులోనూ
మీ ఆశీస్సులు నిండుగా అందించమని... ఆశీర్వదించమని మిమ్ములను కోరుకుంటూ...



విజయ్ కాంత్ రెడ్డి గుమ్మ
USA



మహేష్ ఆదిత్య
USA



బద్దం పుల్లారెడ్డి
Australia



## వ్యక్తిగత వివరాలు

| | |
|---|---|
| పూర్తి పేరు | : జిట్టా బాలక్రిష్ణారెడ్డి |
| పుట్టిన తేదీ | : 14-12-1972 |
| తల్లిదండ్రులు | : కీ.శే. రాధమ్మ- బాల్ రెడ్డి (రిటైర్డ్ టీచర్) |
| భార్య | : సునీత |
| సంతానం | : వివేకానందరెడ్డి, ఝాన్సీ |
| సోదరి | : జి. జ్యోతి- సుదీర్ రెడ్డి, రాధేష్ (USA) |
| విద్యార్హతలు | : బీకాం |
| జన్మస్థలం | : బొమ్మాయిపల్లి, భువనగిరి పురపాలక సంఘం, యాదాద్రి భువనగిరి జిల్లా |
| ఫోన్ నెం | : 9849002518 వాట్సప్ : 9866636426 |

## చేపట్టిన పదవులు..

1992 : వివేకానంద యువజన సంఘం వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి

1997 : రంగారెడ్డి జిల్లా యువజన సంఘాల సమితి వ్యవస్థాపక అధ్యక్షులు

1997 : ఫౌండర్ మెంబర్, చైర్మన్ రామాలయం, హుడా కాంప్లెక్స్, కొత్తపేట, హైదరాబాద్

2000 : యువజన సంఘాల సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు

2002 : యువజన సంఘాల సమితి నార్త్ అమెరికా ఏర్పాటు.. గౌరవాధ్యక్షులుగా ఎన్నిక

2003 : టీఆర్ఎస్ పార్టీలో చేరిక

2007 : టీఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నిక

2010 : వ్యవస్థాపక కన్వీనర్ గా యువ తెలంగాణ జేఏసీ ఏర్పాటు
తదుపరి యువ తెలంగాణ పార్టీగా మార్పు.


2022 : ఫిబ్రవరిలో యువ తెలంగాణ పార్టీని బిజెపిలో విలీనం.

## పొందిన అవార్డులు..

1998 : రంగారెడ్డి జిల్లా స్థాయి రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ యువజన పురస్కారం

1999 : హైదరాబాద్ జూనియర్ చాంబర్స్ వారిచే సామాజిక సేవా పురస్కారం

2005 : భారత ప్రభుత్వంచే జాతీయ ఉత్తమ యువజన సేవా పురస్కారం.



# జిట్టా.. యువతకు ఆదర్శం

భూమి కోసం.. భుక్తి కోసం.. హక్కుల కోసం.. పోరుసల్పిన విప్లవాల ఖిల్లా.. యాదాద్రి భువనగిరి జిల్లా.. అలాంటి ఉద్యమ గడ్డలో పుట్టిన బిడ్డ జిట్టా బాలక్రిష్ణారెడ్డి. భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని బొమ్మాయిపల్లిలో పుట్టారు. వివేకానందుడి స్ఫూర్తితో ఓ కెరటంలా ఎగిసిపడ్డారు. యువత బాగోగుల కోసం.. ప్రజా సేవ కోసం 19వ ఏటనే హుడా కాంప్లెక్స్, కొత్తపేట్, హైదరాబాదులో 1992లో వివేకానంద యువజన సంఘం స్థాపించారు. ఇలా మొదలైన జిట్టా ప్రస్థానంలో .. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అదిలాబాద్ నుండి శ్రీకాకుళం వరకు యువతను కదలించి.. కార్యోన్ముఖులను చేసారు. సామాజిక సేవే లక్ష్యంగా కదిలిన యువత ద్వారా ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువయ్యేలా చేసారు. యువజన సంఘాలన్నింటినీ కలిపి.. రాష్ట్ర స్థాయిలో యువజన సంఘాల సమితిని ఏర్పాటు చేసి 10వేల సంఘాలను ఒకే వేదికపైకి తీసుకొచ్చిన యువ కెరటం. 1992 నుంచి ఇప్పటి వరకు వివేకానందుడి బాటలో పయనిస్తున్న బాటసారి.

జిట్టా బాలక్రిష్ణారెడ్డి సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం 2005లో **జాతీయ ఉత్తమ యువజన సేవా పురస్కారం** అందించింది.





♦ యువతను చైతన్య పరిచి.. సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఉచిత ఆరోగ్య శిబిరాలు, గ్రామీణ క్రీడలు, శ్రమదానం, రక్తదానాలను ప్రోత్సహించారు. జిట్టా స్వయంగా 18సార్లు రక్తదానం చేశారు. యువజన సదస్సులు నిర్వహించి.. ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. మూడు దశాబ్దాల క్రితం మొదలైన యువజన సంఘాల ఏర్పాటు.. రాష్ట్ర వ్యాప్తంగా యువత సన్మార్గంలో నడిచేందుకు ఊతమిచ్చింది. గతంలో ఎంతో మంది యువకులకు సర్కారు పథకాలు అందేలా చూసి ఉపాధి మార్గాన్ని చూపారు. పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కల పెంపకాన్ని ప్రోత్సహించారు. వివేకానంద జయంతి ఉత్సవాలు నిర్వహించడంతో పాటు, వివేకానంద, నేతాజీ, అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాలు ఏర్పాటు చేయించారు. గతంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలపై యువతకు మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో అవగాహన సదస్సులు, సెమినార్లు నిర్వహించారు. అంటరానితనం, నిరక్షరాస్యత నిర్మూలనకు సెమినార్లు, వైద్య ఆరోగ్య శిబిరాలు, వేసవి శిక్షణా తరగతులు ఏర్పాటు చేశారు. శ్రమదానం, జన్మభూమి కార్యక్రమాల్లో యువకులు పాల్గొనేలా కృషి చేశారు.

♦ గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహించేందుకు యువజన సంఘాల ద్వారా క్రీడా పోటీలు నిర్వహించారు. యువజన సంఘాలు, పాఠశాలలకు రాష్ట్రవ్యాప్తంగా వెయ్యికి పైగా క్రికెట్ కిట్లు, వాలీ బాల్, క్యారం బోర్డ్స్, చెస్ క్రీడా సామగ్రి పంపిణీ చేశారు.

♦ **గుమ్మి విజయ్ కాంత్ రెడ్డి** కన్వీనర్ గా, **మహేష్ ఆదిత్య** కో కన్వీనర్ గా ఉత్తర అమెరికా (USA) లో యువజన సంఘాల సమితి ఏర్పాటు చేసి.. దాని ద్వారా వివిధ కార్యక్రమాలు నిర్వహించారు.

♦ భూకంప, తుపాను బాధితుల సహాయార్థం రాష్ట్ర వ్యాప్తంగా యువజన సంఘాల ద్వారా వస్తు, నగదు రూపంలో విరాళాలు సేకరించి వారికి సహాయం అందించారు.



యువతకు క్రీడా సామాగ్రి పంపిణి చేస్తూ...



ప్రవాస భారతీయులతో...



ప్రవాస భారతీయులతో...

మనిషిని మహోన్నతుడిగా తీర్చిదిద్దేది విద్య ఒక్కటే - జ్యోతిరావ్ పూలే



## విద్య కోసం చేయూత

పేద, మధ్యతరగతికి చెందిన విద్యార్థులకు ఉన్నత చదువు అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగారు. జిట్టా రాజకీయాలవైపు అడుగులు వేయకముందే విద్యాసేవల బీజం పడింది. తన మేనమామ ప్రవాస భారతీయుడు (NRI) డాక్టర్ చిలుముల రాంచంద్రారెడ్డి గారి ఫౌండేషన్ సాయంతో 2003లోనే 1కోటీ20 లక్షల రూపాయల వ్యయంతో భువనగిరి పట్టణంలో బస్టాండ్ ఎదురుగా వారి అమ్మమ్మ తాత పేర్లతో చిలుముల శివరాజిని నారాయణరెడ్డి (C.S.N.R) ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మించారు. పేద విద్యార్థులు మధ్యాహ్నం ఆకలితో అలమటించకుండా ఈ కాలేజీలోనే అయిదేళ్ల పాటు ఉచితంగా తన సొంత డబ్బుతో మధ్యాహ్న భోజనం అందించారు.



- భువనగిరిలో జూనియర్ కళాశాల నిర్మించిన స్ఫూర్తితో యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం దుప్పెల్లి గ్రామంలో చిలుముల ఫౌండేషన్ సహకారంతో 2005వ సంవత్సరంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 35 లక్షల రూపాయలతో నూతన భవనం నిర్మించారు.
- సర్కారు బడుల్లో చదివి.. పదో తరగతిలో మంచి మార్కులు తెచ్చుకుని ప్రథమ, రెండో, మూడో స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ప్రోత్సాహకంగా 10వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందించారు. సుమారు 10 నుంచి 12 పాఠశాలలకు క్రమం తప్పకుండా ఒక్కో విద్యార్థికి 10వేల రూపాయల చొప్పున నగదు ఇచ్చేవారు.
- 2006 లోనే జిట్టా స్వంత గ్రామం బొమ్మాయిపల్లిలో ప్రాథమిక పాఠశాలలో తరగతి గదుల నిర్మాణం, యూత్ బిల్డింగ్ నిర్మాణం చేపట్టారు.
- సీఎస్ఎన్ఆర్ (CSNR) ప్రభుత్వ జూనియర్ కాలేజీ ముందు యువతకు ఆదర్శమైన స్వామి వివేకానంద కాంస్య విగ్రహం ఏర్పాటు చేశారు.



వలిగొండ మండలం దుప్పెల్లి స్కూల్ ప్రారంభోత్సవం



ఉన్నత చదువులకై విద్యార్థులకు చేయూత నిస్తూ....



బొమ్మాయిపల్లిలో నిర్మించిన పాఠశాల తరగతుల భవనం



బొమ్మాయిపల్లి యువజన భవనం



# జిట్టా రాధమ్మ ఫౌండేషన్ ద్వారా చేసిన కార్యక్రమాలు

- జిట్టా తల్లిగారైన కీ.శే. శ్రీమతి జిట్టా రాధమ్మ గారి జ్ఞాపకార్థం వారి పేరుతో ఏర్పాటు చేసిన, జిట్టా రాధమ్మ ఫౌండేషన్ ద్వారా ఛైర్మన్ జిట్టా సునిత గారి ఆధ్వర్యంలో హుడా కాంప్లెక్స్, కొత్తపేట, హైదరాబాదులో నూతన వివేకానంద విగ్రహం ఏర్పాటు చేసారు.
- భువనగిరిలో మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ, కుట్టు మిషన్ ల పంపిణీ చేపట్టారు.
- భువనగిరి బస్టాండుల్లో ప్రయాణికుల సౌకర్యార్థం బెంచీలు ఏర్పాటు చేసారు.
- భువనగిరిలో విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, పెన్నులు తదితర వస్తువుల పంపిణీ
- బొమ్మాయిపల్లిలో మహిళా భవనం కొరకై ప్లాట్ స్థలం బహుకరించడమైనది.


ఉచిత కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి














# మూసీ ప్రక్షాళన కోసం... పాదయాత్ర







ముచుకుంద (మూసీ) ఒక నాడు జీవనది అది భాగ్యనగర్ వాసుల దాహార్తి తీర్చేది. రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల్లో సాగు, తాగునీరు అందించేది. కాలక్రమేణ పరిశ్రమలు, కంపెనీలు వెదజల్లే వ్యర్థాలతో కలుషితమయ్యింది. పట్నం వాసుల విసర్జితాలు, చెత్తాచెదారంతో మురికికూపంలా మారిపోయింది. ఈ దుస్థితిలో మార్పు తెచ్చేందుకు మూసిపై రసాయన శుద్ధి కార్మాగారం ఏర్పాటు చేయాలని, పల్లె పల్లెకు సురక్షిత జలాలు, కృష్ణా జలాలు అందించాలని.. సర్కారుపై ఒత్తిడి పెంచేందుకు వారం రోజుల పాటు పాదయాత్ర చేశారు. **2005 ఏప్రిల్ 10వ తేదీ నుంచి ఏప్రిల్ 17వ తేదీ వరకు** వలిగొండ నుంచి హైదరాబాద్ వరకు వివిధ గ్రామాలు పర్యటిస్తూ యువజన సంఘాల సమితి మరియు **బట్టె శంకర్** కన్వీనర్ గా ఉన్న మూసీ పరిరక్షణ సమితితో కలిసి 200 కిలోమీటర్ల మేర జిట్టా పాదయాత్ర చేసారు. ఏప్రిల్ 17వ తేదీన పాదయాత్ర హైదరాబాద్ కు చేరాక.. అదే రోజు హైదరాబాదులో భారీ బహిరంగ సభ నిర్వహించి నాటి ఆంధ్రాపాలకులకు హెచ్చరికలు పంపి రూ 350 కోట్లు రసాయన శుద్ధి కర్మాగారం కోసం విడుదల అయ్యేట్టు చేయగలిగారు. ఈ పాదయాత్ర ద్వారా గ్రామాల్లో తాగునీరు కొనుక్కోలేక, కలుషిత జలాలతో అనారోగ్యం పాలై చర్మవ్యాధులు, గర్భస్రావాలు జరుగుతున్న పరిస్థితులను గమనించి.. మూసీ పరీవాహక గ్రామాల్లో సురక్షిత తాగునీరు అందించాలనే ఆలోచనకు వచ్చి **వాటర్ ప్లాంట్ల ఏర్పాటుకు** శ్రీకారం చుట్టారు.





మూసీ కాలుష్యంపై శంఖారావం



మూసీని పరిరక్షించుకునే బాధ్యత మనందరిది : జిట్టా

వీరులు అపజయాన్ని చూసి కుంగిపోరు, విజయం సాధించే వరకు పోరాటం చేస్తారు - స్వామి వివేకానంద



# 106 గ్రామాల్లో .. మూడున్నర కోట్లతో వాటర్ ప్లాంట్ల ఏర్పాటు

భువనగిరి నియోజకవర్గంలో ప్రజలు రక్షిత మంచినీటికోసం ట్యాంకర్లపై ఆధారపడే వారు. 2006వ సంవత్సరంలోనే భువనగిరి నియోజకవర్గంలోని 106గ్రామాల్లో మూడున్నర కోట్ల రూపాయలు వెచ్చించి వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేశారు. ఫలితంగా అప్పటిదాకా మంచినీటి కోసం ఒక్కో క్యాన్ ను రూ. 40/- వెచ్చించి కొనుగోలు చేసిన భువనగిరి ప్రాంత ప్రజలకు కేవలం 2 రూపాయలకే ఒక క్యాన్ నీటిని అందించారు. అలా ఒక్కో క్యాన్ నీటిపై రెండు రూపాయల చొప్పున వచ్చిన డబ్బులను జమ చేసి ఆ డబ్బులతో ఆయా గ్రామాల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ఆయా గ్రామస్థులే చేసుకునేలా చేశారు. ఫ్లోరైడ్ నీటిపై పాలకులకు తెలిసేలా.. భువనగిరిలో గ్రామ గ్రామాన కాగడాల ప్రదర్శన నిర్వహించారు.



ఫ్లోరైడ్ బారి నుంచి ప్రజలను కాపాడుతాం



ఫ్లోరిన్ విముక్తి కోసం వాటర్ ప్లాంట్లు : జిట్టా



## మండిన కొవ్వొత్తి మనది కాదన్నట్లే గడచిన కాలము తిరిగి రాదు – డా॥ బి.ఆర్. అంబేద్కర్



# నాడు జిట్టా చేసిన పనులే నేటి పథకాలకు స్ఫూర్తి

- నేటి "మిషన్ భగీరథ" పథకానికి నాడు భువనగిరిలో జిట్టా 106 గ్రామాల్లో చేసిన మంచినీటి పథకమే స్ఫూర్తి.
- నేడు సర్కారు పట్టణాల్లో అర్బన్ పార్కులు, గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాలు నిర్మిస్తుండగా... జిట్టా రెండు దశాబ్దాల క్రితమే 2008 లోనే పార్కుల అభివృద్ధి కోసం సొంత నిధులు వెచ్చించారు. భువనగిరి పట్టణంలోని కిసాన్ నగర్ లో పార్కును రూ. 6 లక్షల సొంత నిధులతో అభివృద్ధి చేశారు.
- నేటి ప్రభుత్వాలు నిర్మిస్తున్న వైకుంఠధామాల వలె, మరణించిన వారి అంత్యక్రియలు గౌరవప్రదంగా జరగాలనే ఉద్దేశంతో తన స్వంత గ్రామం బొమ్మాయిపల్లిలో 2008 లోనే స్మశాన వాటికను జిట్టా నిర్మించారు.
- పేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం చేయూత నిచ్చారు. విద్యారంగంలో ఫీజు రీయంబర్స్ మెంట్ అమల్లోకి వచ్చేకంటే ముందే.. సుమారు 30మంది విద్యార్థులకు ఇంజనీరింగ్ ఫీజులు చెల్లించి అండగా నిలిచారు. ప్రస్తుతం వారు దేశ విదేశాల్లో వివిధ కంపెనీల్లో ఉద్యోగులుగా స్థిర పడ్డారు.
- నేడు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను ఆనాడే జిట్టా.. చేసి చూపించారు. "మన ఊరు–మన బాధ్యత" పేరుతో ఊరు వాడా శుభ్రం చేసే కార్యక్రమం చేపట్టారు. శ్రమదానం లాంటి కార్యక్రమాలు చేశారు. బంగారు తెలంగాణలో కేంద్ర నిధులు తప్పు.. రాష్ట్ర నిధులు రావటం లేదని.. ప్రజాప్రతినిధులు, సర్కారును నిద్ర లేపే కార్యక్రమాలు చేపట్టారు.


మన ఊరు - మన బాధ్యత
యువ తెలంగాణ


రూ.6 లక్షలతో అభివృద్ధి చేసిన ఎయంఆర్ పార్కు


శ్రమదానంతో ప్రభుత్వం కళ్లు తెరిపిందాం


నిధులులేక గ్రామపంచాయతీ
వ్యవస్థ నిర్వీర్యం : జిట్టా



ఏది తనంతటగా నీ ధరికి రాదు శోధించి సాధించాలి - శ్రీ శ్రీ



## నాటి NIMS నుండి నేటి AIIMS వరకు జిట్టా అలుపెరుగని పోరాటం

ఒక వైపు ఫ్లోరైడ్ పీడ.. మరో వైపు కోరలు చాచిన మూసీ కాలుష్యంతో జీవచ్ఛవాలుగా మారుతున్న పల్లె జనాలను చూసి చలించి అందుబాటులో అధునాతమైన వైద్య సేవలు ఉండాలని ఉద్యమించారు. నాటి NIMS నుంచి నేటి AIIMS గా మారే వరకూ పోరాటం సాగించారు. 2005లో డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బీబీనగర్ వద్ద NIMS ఏర్పాటుకు శంకుస్థాపన చేసి వదిలేస్తే అనేక ఉద్యమాలు చేసి పనులు ప్రారంభించేలా ఒత్తిడి తెచ్చారు జిట్టా. ఆ ఉద్యమాల ఫలితంగానే.. 2009లో అప్పటి ప్రభుత్వం అసంపూర్తి నిర్మాణాలతో అరకొర సేవలతోనే ప్రారంభించింది. తెలంగాణ సర్కారు వచ్చాక కూడ NIMS పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందించలేక పోవడం... పైపెచ్చు 2017లో తెలంగాణ సర్కారు ఈ ఆసుపత్రిని సినిమా షూటింగుల కోసం ఇచ్చే ప్రయత్నం చేసింది. మొదటి నుంచి NIMS కోసం.. ఆ తర్వాత AIIMS కోసం శ్రమించిన జిట్టా, తెలంగాణ ప్రభుత్వం పేదలను మరిచి  పెద్దలకు కట్టబెట్టేందుకు చేసిన ప్రయత్నాలను అడ్డుకున్నారు. **NIMS ను కాపాడడం ద్వారా AIIMS వచ్చేందుకు కారకుడయ్యారు.** ఈ పోరాటంలో.. NIMS ఉద్యమంలో భాగంగా మూడు రోజులు జైలుకు కూడా వెళ్లారు. CCMB ఏర్పాటు కోసం పోరాటం చేశారు.









## 'నిమ్స్' జాప్యంపై నిరసన

### దద్దరిల్లిన నిమ్స్



## నిమ్స్‌ను సాధించుకునే వరకు పోరాటం





## నిమ్స్ కోసం యువతెలంగాణ రాస్తారోకో





# ఏ కారణం లేకుండా నీపై విమర్శలు వస్తున్నాయంటే... నువ్వు విజయం సాధించబోతున్నావని అర్థం - డా॥ బి.ఆర్. అంబేద్కర్



భారత ప్రభుత్వంచే జాతీయ యువజన పురస్కారం తీసుకున్న సందర్భంగా 21 ఫిబ్రవరి 2005 తేదిన ఈనాడు దిన పత్రికలో ప్రచురించిన ప్రత్యేక కథనం.

ఈనాడు నల్గొండ



## యువతను జాగృతం చేస్తూ... సమాజ చైతన్యానికి చేయూతనిస్తూ...

### జిట్టా బాలక్రిష్ణారెడ్డికి జాతీయ యువజన అవార్డు ప్రదానం నేడు

# నిజాలను నిర్లక్ష్యం చేస్తే అది రెట్టింపు శక్తితో ప్రతీకారం తీర్చుకుంటాయి - సర్దార్ వల్లభాయ్ పటేల్



భారత ప్రభుత్వంచే జాతీయ యువజన పురస్కారం తీసుకున్న సందర్భంగా
21 ఫిబ్రవరి 2005 తేదిన ఈనాడు దిన పత్రికలో ప్రచురించిన ప్రత్యేక కథనం.



యువ చైతన్య సారథి... యువజన సంఘాల వారధి

జాతీయ యువజన అవార్డు అందుకుంటున్న జిట్టా కు శుభాకాంక్షలు

## సంకల్పమే నా బలం... బలగం

జిట్టా బాలకృష్ణారెడ్డి

## సంకల్పమే నా బలం... బలగం

## విద్యావ్యాప్తికి ఎన్నారైల సహకారానికి 'జిట్టా' తోడ్పాటు

## ఖండాంతరంలో ఉన్నా జన్మభూమిపైనే మమకారం...

**ఈ ప్రపంచం మనిషి అవసరాలని తీర్చకలదు కాని కోరికలను ఎప్పటికీ తీర్చలేదు. - గాంధీజీ**



# తెలంగాణ జాతర.. సంబురాలు.. తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు..

నా తెలంగాణ కోటి రతనాల వీణ.. అన్న మహాకవి శ్రీ దాశరథి కృష్ణమాచార్య స్ఫూర్తితో.. తెలంగాణ నేలలోని చారిత్రక, సాంస్కృతిక, పర్యాటక, శిల్పకళా వైభవాన్ని చాటి చెప్పేలా.. ఔన్నత్యాన్ని కళ్లకు కట్టేలా.. సజీవ సాక్ష్యంగా చూపేలా.. తెలంగాణ జాతరలు, సంబురాలను భువనగిరి ఖిల్లా నుంచి ఢిల్లీ ఎర్రకోట వరకు నిర్వహించారు. మొదటి సారిగా 2007, ఫిబ్రవరిలో భువనగిరిలో తెలంగాణ సంస్కృతీ, వంటకాలు, పండగలపై తెలంగాణ జాతర నిర్వహించారు. జాతర సభలో తెలంగాణలో మొదటిసారిగా KCR కి గొర్రెపిల్ల, గొంగడిని బహుకరించి గొల్ల కురుమల ప్రాముఖ్యతను చాటారు. 2007, మార్చిలో నిజాం కాలేజీ గ్రౌండ్స్, హైదరాబాద్ వేదికగా తెలంగాణ సంబురాలు, 2010లో ఢిల్లీలోని కానిస్టిట్యూషన్ క్లబ్ గ్రౌండులో తెలంగాణ నుండి గంగిరెద్దు, కమ్మరి కొలిమి, కుమ్మరి సారె, వడ్రంగి, చేనేత మగ్గం, చేతివృత్తుల పనిముట్లు, కోయ, డప్పు, డోలు, చిందు, యక్షగానం, బోనాలు, బతుకమ్మ వివిధ కళారూపాలతో పాటు కళాకారులను ఢిల్లీ తీసుకెళ్లి, తెలంగాణ వంటకాల ప్రదర్శన ఏర్పాటు చేసి, తెలంగాణ జాతర నిర్వహించి.. సుసంపన్న తెలంగాణ సంస్కృతిని, ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత జిట్టా బాలక్రిష్ణారెడ్డికే దక్కింది.

తెలంగాణ జాతర సందర్భంగా భువనగిరి ఖిల్లాను విద్యుత్ వెలుగులతో నింపారు. పర్యాటక రంగ అభివృద్ధి విషయంలో రెండు దశాబ్దాల క్రితమే జిట్టా ఎంతో ముందుచూపుతో ఆలోచించారు. ఆయన ఆలోచన వల్లే భువనగిరి ఖిల్లా విద్యుత్ వెలుగుల్లో వెలిగిపోయి ప్రజలకు కను విందు చేసింది. భువనగిరి ఖిల్లాపైకి రోప్ వేతో పాటు భువనగిరిని ప్రపంచ పర్యాటక కేంద్రంగా ఎలా మార్చవచ్చో చేసి చూపారు. తెలంగాణ సంస్కృతీ పరిరక్షకునిగా అభినందనలు అందుకున్నారు.

2007 తెలంగాణ సంబురాలలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని పరిచయం చేసి ఇప్పటి బిఆర్ఎస్ తెలంగాణ భవన్ లో మొట్టమొదటి తెలంగాణ తల్లి విగ్రహాన్ని జిట్టా సొంత ఖర్చుతో ఏర్పాటు చేయించారు.





భువనగిరి జాతరలో పాల్గొన్న ఈటెల రాజేందర్ & హరీష్ రావు



భువనగిరి జాతరలో పాల్గొన్నఆచార్య జయశంకర్ గారు



భువనగిరి జాతరలో కెసిఆర్ కి గొర్రెపిల్ల బహుకరిస్తూ...



## అన్యాయాన్ని ఎదురించేవాడే నాకు ఆరాధ్యుడు. - కాళోజి



# ఢిల్లీలో తెలంగాణ జాతర



తెలంగాణ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ...



అజిత్‌సింగ్, దిలీప్ కుమార్, రాజగోపాల్ రెడ్డి గారితో



హనుమంత రావు గారితో



సుబ్రమాణ్య స్వామి మరియు అడ్వకేట్ నిరుప్ రెడ్డి గారితో



కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గారితో



ఢిల్లీ లోని ఇండియా గేట్ వద్ద కొవ్వొత్తుల ప్రదర్శన


















స్వేచ్ఛ అనేది ఒక వరం, దానిని స్వీకరించే హక్కు ప్రతిఒక్కరికీ ఉంది.- ఛత్రపతి శివాజీ మహరాజ్



# సాగునీటి కోసం సంగ్రామం

మూసీ నది పరీవాహక ప్రాంతంలో ఉన్న భువనగిరి నియోజకవర్గంలో కలుషిత మూసీ నీటితో సాగు చేసిన పంటలు కూడా విషతుల్యంగా మారాయి. ఈ ప్రాంతానికి కృష్ణా జలాలు అందివ్వాలన్న డిమాండ్ తో భువనగిరి నియోజకవర్గంలో **2008లో 350 కిలోమీటర్ల పాదయాత్ర** చేసి పోరాటాలు చేశారు. **బునాదిగాని కాలువ, పిల్లయిపల్లి కాలువ, బొల్లేపల్లి కాలువల నిర్మాణం** పూర్తి చేయాల్సిందేనని ఉద్యమాలు చేపట్టారు. ధర్నాలు, రాస్తారోకోలు, దీక్షలతో పాలకుల్లో కదలిక వచ్చేలా చేసిన ఉద్యమాల ఫలితంగా, అనివార్యంగా ఈ పనులు ప్రారంభించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేగలిగారు. అసంపూర్తిగా ఉన్న ఈ పనులపై ఇంకా పోరాటాలు చేస్తూనే ఉన్నారు.








**నువ్వు పడుకునే పరుపు నిన్ను చీదరించుకోకముందే బద్ధకాన్ని వదిలేయ్... - శ్రీశ్రీ**



# రాజకీయ రణక్షేత్రంలో.. అలుపెరుగని పోరాటం

ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్న జిట్టా ఆంధ్ర ప్రాంత యువజన సంఘాలను సైతం ఒప్పించి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులందరూ ఒకేగొడుగు కింద పోరాటం చేయాలనే ఉద్దేశ్యంతో 2003 లో టీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆ పార్టీలో యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా పని చేశారు. 2004లోనే భువనగిరి అసెంబ్లీ టికెట్ ఇస్తామని పార్టీ అధినేత KCR హామీ ఇవ్వగా.. దివంగత సీనియర్ నేత ఆలె నరేంద్ర భువనగిరి నుండి పోటీ చేయడంతో జిట్టా టికెట్ త్యాగం చేశారు. 2009లో భువనగిరి టికెట్ దాదాపు ఖరారు అయినట్టేనని అంతా భావించారు. భువనగిరి కాలేజీ గ్రౌండులో అభ్యర్థి ప్రకటన చేస్తానని కేసీఆర్ చెప్పడంతో జిట్టా బహిరంగ సభ కూడా నిర్వహించగా.. కెసిఆర్ తో పాటు జయశంకర్ సారు, విజయశాంతి గారు పాల్గొన్నారు. ఆనాడు మోసమే చేశారు. మహాకూటమి పొత్తుల్లో భాగంగా భువనగిరి సీటును సిట్టింగ్ స్థానమని టీడీపీకి కేటాయించారు. దీంతో జిట్టా టీఆర్ఎస్ పార్టీకి దూరమయ్యారు. 2009 అసెంబ్లీ ఎన్నికల్లో శ్రేయోభిలాషుల సలహాతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయగా.. 43,720 ఓట్లు సాధించి రెండో స్థానంలో నిలిచి తన ఉనికి చాటారు.

2009 ఎన్నికల తర్వాత జిట్టా, వైయస్ రాజశేఖర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు . కాంగ్రెస్ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం 2009 డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇస్తూ ప్రకటన ఇచ్చింది. జిట్టా ఈ ప్రకటనతో ఎంతో సంబరపడ్డారు. కానీ ఆ వెంటనే కొద్ది రోజులకే డిసెంబర్ 23వ తేదీన తెలంగాణ ప్రకటన వెనక్కి తీసుకోవడంతో జిట్టా కాంగ్రెస్ పార్టీకి అనివార్యంగా రాజీనామా చేశారు.



టిఆర్‌యస్ లో చేరిన సందర్భం



కాంగ్రెస్ లో చేరిన సందర్భం

# యువ తెలంగాణ ఆవిర్భావం..

తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా పనిచేసిన జిట్టా యువ తెలంగాణ జేఏసీని ఏర్పాటు చేసి అందరినీ ఏకం చేసే పనిలో పడ్డారు.

తెలంగాణ రణభేరి, తెగదెంపుల సంగ్రామం పేరుతో తెలంగాణ ప్రాంత జిల్లాల్లో భారీ బహిరంగ సభలు, సదస్సులు ఢిల్లీలో తెలంగాణ జాతర నిర్వహించి ఉద్యమ స్ఫూర్తిని విస్తరింపజేసారు. సాగరహారం, మిలియన్ మార్చ్, రైల్ రోకో, రాస్తారోకో, వంటా..వార్పు వంటి అనేక కార్యక్రమాలు చేపట్టారు. యువజన, విద్యార్థి ఆత్మహత్యలను నివారించడానికి.. మేధావులు, ప్రజా సంఘాలు, మానసిక వైద్యులు, సైకాలజిస్టులతో గ్రామాల్లో చైతన్య సదస్సులను ఏర్పాటు చేయించారు.

2012లో జరిగిన మహబూబ్ నగర్ ఉప ఎన్నికల్లో బీజేపీకి యువ తెలంగాణ మద్దతు ప్రకటించి అండగా నిలిచింది. ఆ రోజు B.J.P గెలుపులో జిట్టా కీలక భూమిక పోషించారు.


యువ తెలంగాణ ర్యాలీ..జిట్ట అరెస్టు




మిలియన్ మార్చ్‌లో పాల్గొన్న జిట్టా


పాదయాత్ర భగ్నం


బైండ్ ఓవర్





2014 ఎన్నికల్లో యువ తెలంగాణ పార్టీ నుంచి పోటీ చేయగా.. 39,270 ఓట్లు వచ్చాయి. 2018 ఎన్నికల్లో బీజేపీ మద్దతులో యువ తెలంగాణ పార్టీ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. మూడు సార్లు వరుస ఓటములు చవి చూసినా.. జిట్టా ఏనాడూ కుంగిపోలేదు. ఆస్తులు అమ్ముకుని ఆర్థికంగా దెబ్బతిన్నా.. గుండె ధైర్యం వీడలేదు.. తెలంగాణ రాష్ట్రం వచ్చాక కూడా ప్రజాసమస్యల పరిష్కారమే ఎజెండాగా పోరాటాలు కొనసాగించారు. ఉద్యమాలే ఊపిరిగా.. పోరాటాలే పంథాగా ఎంచుకుని.. ప్రజల కోసం రాత్రింబవళ్లు పని చేసారు.

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఏర్పాటైన యువ తెలంగాణ జేఏసీ నుంచి యువ తెలంగాణ పార్టీకి పురుడు పోశారు. వ్యవస్థాపక అధ్యక్షునిగా **జిట్టా బాలక్రిష్ణారెడ్డి,** వర్కింగ్ ప్రెసిడెంట్ గా **రాణిరుద్రమ** బాధ్యతలు తీసుకున్నారు. వీరి సారథ్యంలో యువతెలంగాణ పార్టీ అనేక కార్యక్రమాలు చేపట్టింది. మహిళా సదస్సులు నిర్వహించి అన్ని రంగాలలో మహిళలకు ప్రాధాన్యత పెంచేలా ప్రోత్సహించారు. యువ తెలంగాణ పార్టీ ఏర్పాటులో సైతం 50% పదవులు మహిళలకు ఇవ్వాలని మ్యానిఫెస్టోలో పెట్టారు. వర్కింగ్ ప్రెసిడెంట్ గా రాణీ రుద్రమ గారికీ సమాన ప్రాధాన్యతను ఇచ్చారు. పాడి రైతులకు 4 రూపాయల ప్రోత్సాహకం అందించేందుకు యువ తెలంగాణ ఆధ్వర్యంలో ప్రగతి భవన్ ను ముట్టడించారు. రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యే వరకు ఆందోళనలు చేపట్టారు. బీబీనగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జ్ (ROB) పనుల పూర్తికి, బీబీనగర్–పోచంపల్లి రోడ్ దిగ్బంధం చేసి అఖిలపక్షం ఆధ్వర్యంలో పోచంపల్లి రోడ్డు పనులను ప్రభుత్వం వెంటనే ప్రారంభించి పూర్తి అయ్యేట్టు చేశారు. దంతూరు సమీపంలో చిన్న మూసీపై రైతులకు సాగునీరు ఇవ్వకపోగా బిగించిన మోటార్లను పోలీసుల సహకారంతో బలవంతంగా తీసివేస్తే రైతులతో కలిసి అడ్డుకోవడం జరిగింది. పోచంపల్లి – కొత్తగూడెం రోడ్డు అభివృద్ధికై పోరాటం చేశారు.

ప్రభుత్వ విధానాలపై, గల్ఫ్ కార్మికుల సమస్యలపై, కళాకారుల సమస్యలపై, పోతిరెడ్డిపాడుపై, ప్రైవేట్ కంపెనీల్లో స్థానికులకు 80% రిజర్వేషన్ కోసం, బస్వాపురం భూనిర్వాసితుల కోసం, అసైన్డ్ భూముల విషయంలో, ఫార్మా కంపెనీల వల్ల చౌటుప్పల్, భూదాన్ పోచంపల్లి, బీబీనగర్ పరిసర ప్రాంతాలు విషతుల్యం అవుతుండడంతో వాటిపై నియంత్రణ కోసం పోరాటం చేశారు. ఏనాడు ప్రలోభాలకు లొంగలేదు... నమ్మిన సిద్ధాంతం కోసం ఎంత కష్టమైనా పోరాడారు.

తెలంగాణ సాధన కోసం ఎంతో కష్టపడి.. నిరంతర ఉద్యమాలు సాగించిన.. జిట్టా సంకల్పం, తపన ఒక్కటే భువనగిరి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం. ప్రతి ఎకరానికి సాగునీరు అందించడం. మహిళ, యువత, చేనేత, కార్మిక, కర్షక తదితర వర్గాల ప్రజలకు మేలు చేకూర్చడమే లక్ష్యం.

కుదిరితే పరుగెత్తు... లేకపోతే నడువు, అదీ చేతకాకపోతే.. పాకుతూ పో అంతేకాని ఒకేచోట అలా కదలకుండా ఉండిపోకు. - శ్రీశ్రీ



# యువతెలంగాణ చేసిన వివిధ కార్యక్రమాలు



భువనగిరిలో నీటి ఎద్దడి గురించి మున్సిపల్ కార్యాలయ ముట్టడి



బీబీ నగర్ రైల్వే బ్రిడ్జీ నిర్మాణపనుల కొరకై



బీబీ నగర్, పోచంపల్లి రోడ్డు పనులకై ధర్నా పాల్గోన్న సందర్భంగా



ఇఫ్తార్ విందులో



కరీంనగర్‌లో కళాకారుల ఆత్మీయ సదస్సులో ...



జగిత్యాలలో గల్ఫ్ సమస్యలపై సమావేశం



బీబీ నగర్, పోచంపల్లి రోడ్డు పనులకై ధర్నా పాల్గోన్న సందర్భంగా



కాలుష్యంపై సమరభేరి మోగిద్దాం: బిట్లా

కాలుష్యంపై సమరభేరి మోగిస్తూ...



పోచంపల్లి మండలం, దోతి గూడెం గ్రామంలో కాలష్య కారక కంపెనీ నిలిపివేయాలని గ్రామస్తులతో అద్దుకున్న సందర్భం



తెలంగాణ ఉద్యమ కళాకారుడు కీ॥శే॥ బొల్లేపల్లి వేణుకొండల్ స్మారకార్థం వారి స్వగ్రామం అనాజిపురంలో స్థూపం ఏర్పాటు...



అధికారులు స్పందించకుంటే మహా దిగ్బంధం



రాజకీయాల్లో యువత ఆవశ్యకతపై రౌండ్ టేబుల్ సమావేశం



పోతిరెడ్డిపాడుపై అమరవీరుల స్తూపానికి వినతిపత్రం ఇస్తున్న సందర్భం

ఏ పరిస్థితుల్లో ఉన్నా నీ కర్తవ్యం నీకు గుర్తుంటే జరగవలసిన పనులు అవే జరిగిపోతాయి - స్వామి వివేకానంద



# భద్రాచలం రామాలయ అభివృద్ధి పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల హామీల నిర్లక్ష్యంపై పోరాటం

## భద్రాద్రి రామాలయ అభివృద్ధికి యాక్షన్ ప్లాన్ ప్రకటించాలి

- లేకుంటే ఖమ్మం నుంచే ఉద్యమిస్తం
- యువ తెలంగాణ పార్టీ అధ్యక్షుడు జిట్టా బాలకృష్ణారెడ్డి

భద్రాచలం, వెలుగు:

'యాదాద్రికి వేల కోట్లు రూపాయలు. భద్రాద్రికేమో దిక్కులేదా? ఎందుకీ వివక్ష?'భద్రాద్రి రామాలయం అభివృద్ధికి తెలంగాణ సర్కారు యాక్షన్ ప్లాన్ ప్రకటించాలి. 15 రోజుల్లో స్పష్టత ఇవ్వకపోతే సర్కారుపై ఖమ్మం నుంచే ఉద్యమం షురూ చేస్తం' అని యువ తెలంగాణ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జిట్టా బాలకృష్ణారెడ్డి హెచ్చరించారు. భద్రాచల రామాలయాన్ని అభివృద్ధి చేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ సరూర్‌నగర్ రామాలయం నుంచి భద్రాచలం వరకు కార్లతో ర్యాలీగా వచ్చిన ఆయన ఆదివారం రాముణ్ని దర్శించుకున్నారు. రామాలయం అభివృద్ధికి రూ.1,10,116 తన విరాళంగా ఈవోకి అందజేశారు. అనంతరం అన్నపూర్ణ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడారు. కేసీఆర్ స్పందించని పక్షంలో ప్రత్యేక రైలులో ఢిల్లీకి వెళ్లం.. భద్రాచలం రామాలయం డెవలప్‌మెంట్‌కు ప్రధాని మోదీని ఒప్పించి నిధులు తెప్పిస్తుంటం అని పేర్కొన్నారు. 7 మండలాలు ఆంధ్రాలో విలీనం అవుతుంటే చోద్యం చూసిన బీజేపీ కేసీఆర్ ఐదు పంచాయతీలను తేవడానికి కూడా ప్రయత్నం చేయడం లేదని అన్నారు. శ్రీరాముడు నడయాడిన ఈ ప్రాంతాన్ని, రామాలయాన్ని కేసీఆర్ ఎందుకు పట్టించుకోవడం లేదో అక్కడి ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో గాంధీ వనం అంతర్జాతీయ కన్వీనర్ దామోదర్‌రెడ్డి శంకర్‌రెడ్డి, జీఎం. దా. రమేష్, చల్లగుళ్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.









ఉభయ ప్రభుత్వాలు భద్రాచల అభివృద్ధిపై చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి







# ఉద్యమ కారుల ఆత్మీయ సమ్మేళనం

సెప్టెంబర్ 15, 2019వ తేదీన రాష్ట్రంలో టీఆర్ఎస్ రెండో సారి అధికారంలోకి వచ్చాక.. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చకపోగా, ప్రశ్నించే గొంతుకులను నొక్కేస్తున్న తరుణంలో.. తెలంగాణ ఉద్యమ కారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తద్వారా తెలంగాణ ఉద్యమకారులను ఒక వేదిక మీదకు తీసుకు వచ్చి సీఎం కేసీఆర్ ప్రభుత్వ నియంత పోకడలను మొట్ట మొదటగా ఎండగట్టారు. అప్పటినుండే అందరూ ప్రశ్నించే విధంగా చైతన్యం చేశారు.



## ప్రజా తెలంగాణ కోసం మరో ఉద్యమం








**అశ్రద్ధ అనేది మానవుడిని లోతైన అగాధంలోనికి నెట్టేస్తుంది - స్వామి వివేకానంద**



# బిజెపిలో చేరిన తర్వాత ...

- **జిట్టా, రాణి రుద్రమ**ల నేతృత్వంలో యువ తెలంగాణ పార్టీని, ఉద్యమ ఆకాంక్షల సాధన భారతీయ జనతా పార్టీ తోనే సాధ్యమని భావించి ఫిబ్రవరి 2022లో బిజెపిలో విలీనం చేశారు..
- 2022, జూన్2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ పరంగా నిర్వహించిన ఉద్యమ ఆకాంక్షల సాధన సభకు కన్వీనర్ గా నియమితులై సభను నిర్వహించారు. ఈ సభ నిర్వహణ కెసిఆర్ లో వణుకు పుట్టించిన తర్వాత అర్ధరాత్రి **జిట్టా బాలక్రిష్ణారెడ్డిని** అరెస్టు చేసి కేసు నమోదు చేశారు.
- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ గారు చేపట్టిన ప్రజా సంగ్రామ యాత్రలో సహ ప్రముఖ్‌గా నియమితులై చురుగ్గా పనిచేశారు.



అమరుల యాదిలో ఉద్యమ ఆకాంక్షల సాధన సభ



భువనగిరిలో ఉద్యమకారుల అలయ్ బలయ్



బిజెపి ఫౌండర్ మెంబర్ గుండవరపు సత్యనారాయణ గారి వర్ధంతి కార్యక్రమంలో



ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ



బిజెపి పరివార కుటుంబాల కార్తీక వనభోజనాల కార్యక్రమం

ప్రాంతేతరుడు ద్రోహం చేస్తే ప్రాంతం అవతలికి తరిమి కొడదాం - ప్రాంతం వాడే ద్రోహం చేస్తే ప్రాంతంలోనే పాతర పెడదాం. - కాళోజి



# యువ తెలంగాణ బీజేపీలో విలీనం...



కేసీఆర్‌ను తరిమికొట్టే

ఉద్యమం రావాలి



బీజేపీలోకి 'యువ తెలంగాణ'



అమరవీరుల స్తూపం వద్ద


ఉద్రిక్తత










జై తెలంగాణ
భారత్ మాతాకీ జై
భువనగిరిలో 2007 మార్చి 2, 3, 4 తేదీలలో నిర్వహించిన తెలంగాణ జాతర సందర్భంగా
ఖిల్లాను సర్వాంగ సుందరంగా అలంకరించిన సందర్భం.
అభినందనలతో...
J Valley Resorts
• Convention Center • Banquet Halls
• Rooms • Lawns • Swimming Pool
Near Indu Aranya, Tattiannaram,
Nagole, Hyderabad
040-29805989 / 9346195489
J Valley Resorts